TELANGANA CAPITAL
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com
హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 62 | శనివారం, జూన్ 15, 2024 | కంప్లమెంటరీ కాపీ | పేజీలు : 4



2వ పేజీలో...

## సిక్కింలో విరిగిపడిన కొండచరియలు ఆరుగురు మృతి

సిక్కిం : ఉత్తర సిక్కింలో భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించాయి. సిక్కింలోని మంగన్ జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడి ఆరుగురు మృతి చెందారు. 1500 మందికి పైగా పర్యాటకులు ప్రమాదంలో చిక్కుకుపోయారు. అధికారులు గురువారం ఈ సమాచారాన్ని అందించారు. సంగ్‌కలంగ్‌లో ఇటీవల కొత్తగా నిర్మించిన బెయిలీ బ్రిడ్జి కూలడంతో మంగన్, డిజాంగ్, చుంగ్‌తాంగ్ ప్రాంతాల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. పలు ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లకు అడ్డంగా బండరాళ్లు పడి రోడ్లన్నీ మూసుకుపోవడంతో అన్ని గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. పలు చోట విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి.. మరికొన్ని వరదలో కొట్టుకుపోయాయి..



2వ పేజీలో...

## వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్?

### ప్రియాంకను బరిలోకి దింపేలా ప్లాన్ కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

న్యూఢిల్లీ, : మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరవాత కాంగ్రెస్‌లో మరోమారు ఆశలు చిగురిస్తున్నాయి. కొంచెం కష్టపడితే మోడీని గద్దె దించవచ్చన్న ధీమాలో ఉన్నారు. ఇప్పుడున్న ఎన్‌డిఎ పక్షాలను లాగితే ప్రభుత్వం తమే అన్న ఆలోచనలో కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. మరోవైపు ప్రియాంకను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకని వచ్చే ప్రయత్నాలు దాదాపుగా ఖరారు అయ్యాయి. రాహుల గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేస్తే అక్కడ ప్రియాంకను నిలబెట్టేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమచారం. వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ స్థానానికి రాజీనామా చేయనున్నారని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికైన రాహుల్ గాంధీ.. ఆ స్థానానికి ఇవాళో, రేపో రాజీనామా చేస్తారనే ప్రచారం నడుస్తోంది.



## జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

### గోల్కొండ ఉత్సవాలతో ప్రారంభం

హైదరాబాద్, : ఏటా జరిగే ఆషాఢ బోనాలు జూలై7న ప్రారంభం కానున్నాయి. గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం గోల్కొండ కోటపై గల శ్రీ ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈసారి ఆషాఢంలో అమావాస్య జూలై 5న వస్తుంది. తరువాత వచ్చే ఆదివారంజూలై 7 నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

2వ పేజీలో...



## విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

### నేటితో ముగియనున్న గడువు కెసిఆర్ వివరణపై సర్వత్రా ఉత్కంఠ


2వ పేజీలో...

హైదరాబాద్, : తెలంగాణలో విద్యుత్ కొనుగోలు,కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ సీఎం కేసీఆర్ ను వివరణ కోరింది. దీంతో ఆయన నిర్ణయంపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే కేసీఆర్‌కు కమిషన్ నోటీస్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే కమిషన్ మాత్రం జూన్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండంతో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు కేసీఆర్ తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. గడువులోగా ఆయన నుంచి సమాధానం రాకపోతే కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయంపై ఆశక్తి రేపుతోంది. గడువును పొడిగిస్తుందా? లేక సమన్లు జారీ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరో 24 గంటలు ఆగాల్సిందే. కాగా మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ఎలాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల పక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## తీహార్ జైలులో కవితతో కెటిఆర్ ములాఖాత్



న్యూఢిల్లీ, :తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితతో ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ములాఖత్ అయ్యారు. కవిత యోగ క్షేమాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకురావడం కోసం ఆమె కుటుంబం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉంది కానీ ఆ ప్రయత్నాలన్నింటికీ దర్యాప్తు సంస్థలు బ్రేకులు వేస్తూనే ఉన్నాయి. ఎప్పుడు బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయ వాదులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినా కూడా దర్యాప్తు సంస్థలు కొత్త విషయాలను వెలుగులోకి తీసుకు వస్తున్నా రు. దీంతో బెయిల్ వాయిదా పడుతూనే ఉంది.



2వ పేజీలో...

## పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు

### 18న కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ అసెంబ్లీ సమావేశాలను ఖరరారు చేసే యోచన

అమరావతి, : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ఇక పాలనను పట్టాలకు ఎక్కించేందుకు కసరత్తు చేస్తున్నారు. తొలిదశలో ఇచ్చిన హామీల మేరకు సిఎం నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలకు సంతకాలు చేశారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించగా, మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ నెల 18న మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.



2వ పేజీలో...

## ఐదు నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్..?

### పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం..! బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ వెల్లడి తరుణ్ చుగ్ తో బండి సంజయ్ భేటీ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ సంజయ్ కు పలువురు ప్రజాప్రతినిధుల అభినందనలు

హైదరాబాద్, : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ను కలిశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం బండి సంజయ్ తొలిసారిగా తరుణ్ చుగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన తరుణ్ చుగ్ ఆయనతో అరగంటకుపైగా ముచ్చటించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ఆ శాఖకు మంచి పేరు తీసుకురావడంతోపాటు ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేస్తారనే ఆశాభావాన్ని తరుణ్ చుగ్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై అరగంటకుపైగా చర్చించారు. తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాలను గెలిచిన బీజేపీ 35 శాతానికిపైగా ఓట్లు సాధించడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన తరుణ్ చుగ్ నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలవల్లే ఇది సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఎన్నిక ల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు నెలల్లోనే విశ్వసనీయతను కోల్పోయిందని, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నిరాశను ఎన్నికల ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తోందన్నారు.




2వ పేజీలో...

## కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

2వ పేజీలో...

### కంటెయినర్‌ను ఢీకొన్న లారీ.. ఆరుగురు దుర్మరణం క్షతగాత్రులకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పన సాయం ప్రకటన

విజయవాడ, : కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ, కంటైనర్ ఢీకొన్నాయి. లారీ కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవరం వైపు వెళుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతిచెందారు.



2వ పేజీలో...

## అనుకున్నట్టుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎం

### పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ శాఖలు

# సిక్కింలో విరిగిపడిన కొండచరియలు



దీంతో అక్కడి ప్రజలు అంధకారంలోనే గడుపుతున్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గురుదాంగ్మార్ లేక్, యుంతంగ్ వ్యాలీలతో బాహ్య ప్రపంచానికి సంబంధాలు తెగిపోయాయి. ఈ ప్రాంతాల్లో వందలాది మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. ఉత్తర సిక్కిం ప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్ సేవలకు కూడా అంతరాయం ఏర్పడింది. దీంతో పర్యాటకులు కనీసం తమవారిని సంప్రదించే వీలు కూడా లేకుండా ఇబ్బందులుపడుతున్నారు.

**స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాన్ని పంపాలని విన్నపం:** మంగన్ జిల్లా మేజిస్ట్రేట్ హేమ్ కుమార్ ఛెత్రీ మాట్లాడుతూ ? గీతాంగ్, నాంపతంగ్‌లో చాలా ఇళ్లు దెబ్బతిన్నాయన్నారు. నిర్వాసితు ల కోసం సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొండచ

**మొదటిపేజీ తరువాయి...**

రియలు విరిగిపడటంతో బ్రింగ్‌బాంగ్ పోలీసు పోస్ట్‌ను సమీపంలోని ప్రదేశానికి మార్చారు. సంకలన్ వద్ద వంతెన పునాది దెబ్బతింది. నిరంతర వర్షాలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో ఉత్తర సిక్కింలో మొబైల్ నెట్‌వర్క్ ప్రభావితమైందని అధికారులు తెలిపారు. మంగన్‌కు రేషన్‌తో కూడిన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాన్ని పంపాలని జిల్లా యంత్రాంగం విన్నవించింది. మంగ్‌శిలా డిగ్రీ కళాశాల సమీపంలో రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించేందుకు యంత్రాన్ని ఏర్పాటు చేశారు. **సిక్కిం ముఖ్యమంత్రి ప్రకటన:** సిక్కిం సిఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ ఉత్తర జిల్లా యంత్రాంగం, పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవ డానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ముఖ్యమంత్రి తమాంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పునరావాస సహాయాన్ని అందించడా నికి, తాత్కాలిక నివాసాలకు ఏర్పాట్లు చేయడానికి, ప్రాథమిక అవసరాలను తీర్చడానికి పని జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొండచరియల కారణంగా నష్టపోయిన.. నిరాశ్రయులైన వారందరి కీ అండగా నిలుస్తుందన్నారు. త్వరలో సిక్కింకు తిరిగి వెళ్లి రెస్క్యూ, రిలీఫ్ కార్యకలాపాలను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తుందని చెప్పారు.

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి...**

మృతులను కాకినాడ జిల్లా గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మవర ప్రసాద్ (27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34), కాట్రేనికోనకు చెందిన చింతా లోవరాజు (32), మాగపు సోమరాజు (30), ఎస్ యానాంకు చెందిన రేవు నాగభూషణం (26), తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవర్ అయ్యప్పన్ (42)గా గుర్తించారు. ప్రమాద సమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవర్‌తో పాటు 10 మంది ప్రయాణికులున్నారు. కంటైనర్‌లో డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికుడు ఉన్నారు. కర్రల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమాచారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నాడో లేదంటే మరో కారణమో కానీ జాతీయ రహదారిపై కంటైనర్‌ను ఢీకొట్టాడు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి దగ్గర ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. మృతులంతా తాళ్లరేవు వాసులుగా గుర్తించడం జరిగింది. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కృత్తివెన్ను రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ముందస్తుగా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. శుక్రవారం తెల్లవారుజామున కంటైనర్, మినీ వ్యాన్ ఢీకొని ఆరుగురు మృతి చెందగా.. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావులతో కలిసి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మృతులు ఒకొక్కరికి రూ.5లక్షలు చొప్పున మొత్తం రూ.30 లక్షలు ఎక్స్ గ్రేషియా అందిస్తామని కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని ఈ రోజు సాయంత్రం లోపు అందజేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.



# వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్?

**మొదటిపేజీ తరువాయి...**

దీనిపై రాహుల్ గాంధీ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. టీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు చోట్ల నుంచి పోటీ చేశారు. కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ రాహుల్ ఎంపీగా పోటీ చేశారు. ఈ రెండు చోట్లా రాహుల్ భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే, నిబంధన ప్రకారం.. ఎన్నికల ఫలితాలు విడుదలైన రెండు వారాల్లో ఏదో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఇటీవల వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించారు రాహుల్.. వయనాడ్, రాయబరేలీ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా ఉండే నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. మరి రాహుల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెల కొంది. రాహుల్ గాంధీ వయనాడ్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేస్తే ఆ చోటు నుంచి ఎవరు పోటీ చేస్తారనే చర్చ కూడా అప్పుడే ప్రారంభమైంది. వయనాడ్ నియోజకవర్గానికి రాహుల్ రిజైన్ చేస్తే.. అక్కడి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. లేదంటే కేరళకు చెందిన సీనియర్ నేతను అక్కడి నుంచి పోటీకి దించే అవకాశం కూడా ఉందంటున్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలంటే యూపీలో కాంగ్రెస్ పుంజుకోవడం అనివార్యం. అందుకే.. రాహుల్ గాంధీ రాయబరేలీ స్థానంలోనే కొనసాగాలని యూపీ కాంగ్రెస్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో రాహుల్ సైతం రాయబరేలీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాజాగా ప్రియాంకా వయనాడ్ నుంచి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్నది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని, దీంతో అక్కడ జరిగే ఉపఎన్నికలో ప్రియాంక పోటీచేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక.. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీపై పోటీచేస్తారని ప్రచారం జరిగింది. అమెకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో అదంతా ఒట్టి ప్రచారమేనని తేలిపోయింది. తర్వాత 2022లో జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకున్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

తానే ముఖ్యమంత్రి అభ్యర్థినంటూ పేర్కొన్నారు కూడా. కానీ, తర్వాత ఆ మాటలను వెనక్కి తీసుకున్న ఆమె.. ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. ఇక తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తన తల్లి సోనియా గాంధీ ఇన్నాళ్లూ ప్రాతినిథ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి పోటీచేస్తారని అంతా అనుకున్నారు. కానీ అక్కడ రాహుల్ పోటీచేసి విజయం సాధించారు. అయితే కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్.. వయనాడ్‌ను అట్టిపెట్టుకుని రాయ్‌బరేలి స్థానానికి రాజీనామా చేస్తారనే ప్రచార మూ జరిగింది. అయితే ఇప్పుడు వయనాడ్‌పూ ఆయన వదిలిపె డతారని చర్చ జరుగుతున్నది. దీంతో ఇక్కడ ప్రియాంకను నిలబెట్టి దక్షిణాదిలో మరింతగా ప్రచారం చేయాలని చూస్తున్నారు.

## కేంద్రంలో చక్రం తిప్పనున్న చంద్రబాబు

రాజమండ్రి : ఢిల్లీకి చక్రం తిప్పి వచ్చే అవకాశం చంద్రబాబుకు వచ్చిందని మాజీ పార్లమెంటు సభ్యుడు అరుణ్ కుమార్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లా?తూ ఏపీ ఫలితాలతోనే మోదీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చంద్రబాబు పై ఆధారపడాల్సి వచ్చిందన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకుంటారని తాను భావిస్తున్నానని ఉండవల్లి అరుణ్ల కుమార్ తెలిపారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన అన్నింటినీ సాధించుకునే దిశగా చంద్రబాబు ప్రయత్నించాలని ఉండవల్లి కోరారు. పదేళ్లు ఇలాంటి అవకాశం దక్కలేదని, ఇలాంటి అరుదైన అవకాశం మరోసారి వచ్చేందుకు ఛాన్స్ లేదన్నారు ఉండవల్లి అరుణ్? కుమార్. ఏపీలో బీజేపీతో కలవకపోయినా టీడీపీ, జనసేన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేవని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే బీజేపీ ముందుగానే ఈ రెండు పార్టీలతో పొత్తు కలుపుకుని మోదీకి మరో అవకాశం దక్కేందుకు కారణమయిందన్నారు. అమరావతి, పోలవరంతో పాటు విభజన సమస్యలన్నీ పరిష్కరించుకునేందుకు చంద్రబాబు ప్రయత్నించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింప చేసేలా ప్రయత్నించాలని ఆయన కోరారు.

## వరద నష్టం జరుగకుండా చర్యలు

జయశంకర్ భూపాలపల్లి,: మోరంచవాగు పరిసరాలలో సాగవుతున్న పంటలు వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జెన్కో సిఈ, సింగరేణి అధికారులతో కలిసిఘణపురం మండల పరిధిలోని దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసరాలు ముంపుకు గురయ్యే పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన భారీ వర్షాలు కారణంగా మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ ఏటా ముంపుకు కారణమవుతున్న సమీపంలోని జామాయిల్ తోటను పూర్తిగా తొలగించాలని తెలిపారు. మోరంచవాగులో వెంటనే పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. మోరంచవాగును శుభ్రపరచాలని అలాగే నీళ్లు వేగంగా వెళ్లేందుకు వాగును వెడల్పు చేయాలని సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను వెడల్పు చేయాలని, దానికి సంబందించిన పనులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని వారం రోజులలోగా పనులు ప్రారంభించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

**మొదటిపేజీ తరువాయి...**

కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్‌కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళ వారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం ప్రక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్యలేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడాసమాచారంతీసుకుంటున్నా మని అన్నారు.

## ఐదు నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్..?

**మొదటిపేజీ తరువాయి...**

ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి అద్దం పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, కాంగ్రెస్ పార్టీకి బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే విషయం కూడా పార్లమెంట్ ఫలితాలతో రుజువైందన్నారు. మరోవైపు బండి సంజయ్ కు పలువురు నేతల నుండి అభినందనల పరంపర కొనసాగుతూనే ఉంది. కరీంనగర్ తోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సైతం సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు సైతం సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీలు సీతారాం నాయక్, బీవీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు టి.ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, వీరేందర్ గౌడ్, జె.సంగప్పతోపాటు వివిధ మోర్చాలకు చెందిన నాయకులు సంజయ్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి...**

ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు సంబంధించి మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. అలాగే ఈ నెల 19న అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే మంత్రులుగా పలువురు బాధ్యతలు స్వీకరించారు. వీరికి శుక్రవారం శాఖలను కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటివరకు వస్తున్న సమాచారం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంతోపాటు గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పజెప్తారని చెబుతున్నారు. అలాగే నారా లోకేష్‌కు గతంలో మాదిరిగానే ఐటీతోపాటు అర్బన్ మంత్రిత్వ శాఖను కట్టబెట్టే అవకాశం ఉంది. మిగిలిన మంత్రులకు వారి సామర్థ్యాన్ని బట్టి శాఖలను చంద్రబాబు నాయుడు అప్పగిస్తారని చెబుతున్నారు. గురువారం సాయంత్రం నాటికి శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అనుకున్నారు. కానీ శాఖలను ప్రకటించలేదు. తెలుగుదేశం నేతృత్వంలోని కోటను రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కొన్ని కీలక మార్పులు దశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాల పేర్లను మాచనన్నట్లు తెలుస్తోంది. పింఛన్ పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. వీటితోపాటు మిగిలిన పథకాలకు పేర్లు మార్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు నాటి సీఎం జగన్, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేర్లు ఎక్కువగా ఉన్నాయి. వీటి పేర్లను మార్చి ఎన్టీఆర్ తోపాటు ఇతర ముఖ్యమైన నాయకుల పేర్లు పెట్టే అవకాశం ఉంది. పింఛన్ పథకానికి వైఎస్సాఆర్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. ఇప్పటికే పెన్షన్ పెంచుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంతకాన్ని కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రూ.3 వేలు ఉన్న పెన్షన్ రూ.4 వేలకు పెంచుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, మత్స్యకారులు, కల్లు గీత కార్మికులు, డప్పు కళాకారులు, ఊఎ÷ఎ బాధితులు,

హిజ్రాలకు ఇప్పటివరకు 3000 పెన్షన్ ఇస్తుండగా ఇకపై నాలుగు వేలు చెల్లించనున్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం మూడు వేలు ఇస్తుండగా, ఇకపై ఆరు వేలు ఇవ్వనున్నారు.

కుష్టు వ్యాధితో వైకల్యం సంభవించినవారికి ఆరువేలు చెల్లించనున్నారు. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజీకి ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పదివేలు చెల్లించనున్నారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు వచ్చే నెల నుంచి అందించనున్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా మరోమారు పేరును మార్చనున్నారు.

# విద్యార్థులు, యువతకు అవకాశాలు

## అవసరమైన మేరకు స్కిల్ శిక్షణ విద్యార్థులతో చంద్రబాబు

అమరావతి, : మన విద్యార్థులు, యువత కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అన్వేషించాలని భావిస్తున్నాం. ఇంట్లో ఉంటూ పనిచేసుకునే రిమోట్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటే చదువుకుంటూనే పనిచేసుకునే వీలుంటుంది. దీనికోసం మండల కేంద్రాలు, పట్టణాల్లో కొన్ని రిమోట్ వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇంట్లో.. లేదా అక్కడికి వెళ్లి పనిచేసుకోవచ్చు. ఉద్యోగవకాశాలు పెంచడమే మా మొదటి లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నైపుణ్యగణన దస్త్రంపై సంతకం చేసిన తర్వాత ఆయన... తద్వారా లబ్ధిపొందే విద్యార్థులు, యువతతో కాసేపు ముచ్చటించారు. అందరికీ ఐటీ అంటే ఆసక్తి ఉండదు. హోటల్ మేనేజ్‌మెంట్, ఫిల్మ్ మేకింగ్ వంటి ఇతర రంగాల్లోనూ అవకాశాలు అందుకునేలా యువతను ప్రోత్సహించాలని కొందరు కోరారు. ఇది చాలా మంచి ఆలోచన. ఉదాహరణకు పవన్‌కల్యాణ్‌కు ఆయన అన్నయ్య చిరంజీవి కొంత నటన నేర్పించారు. దాన్ని అందిపుచ్చుకుని ఆయన స్వయంకృషితో పైకి ఎదిగారు. అందరికీ అలాంటి ఆసరా లభించదు. ప్రభుత్వంగా మేము ఆ బాధ్యత తీసుకుంటాం. అవకాశాలు బాగుండే రంగంలో నైపుణ్యశిక్షణ ఇప్పిస్తాం. విదేశాల్లో నర్సు ఉద్యోగాలకు డిమాండు ఉంది. అలాంటి రంగాల్లో ప్రోత్సహిస్తాం అని సిఎం అన్నారు. యువత స్టార్టప్‌లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలన్నారు. యువతకు సరైన శిక్షణ, చేయూత లభించకపోవడం వల్లే స్టార్టప్‌లు విఫలమయ్యాయి. ఈ సమస్యల్ని అధిగమించేలా ప్రణాళిక రూపొందించి సాయం అందిస్తాం. నాణ్యమైన విద్య లభించేలా రాష్ట్రమంతటా ఇంజినీరింగ్ కళాశాలలుపెంచాం. దాన్ని అందిపుచ్చుకుని మనవాళ్లు ప్రపంచమంతటా విస్తరించారు. తెదేపా ప్రభుత్వం వల్ల వారికి మంచి జరిగిందని భావించి సొంత డబ్బులు పెట్టుకుని ఏపీకి వచ్చి ఓట్లు వేశారు. దాన్ని నేను ఎప్పటికీ మరిచిపోనని చంద్రబాబు అన్నారు.

## అనుకున్నట్టుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం

**మొదటిపేజీ తరువాయి...**

అమరావతి, : అనుకున్నట్లుగానే పవన్ కల్యాణ్ డిప్యూటి సిఎంగా తను కోరుకున్న పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను సాధించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో నూతనంగా ఎన్నుకోబడిన కూటమి ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఏయే శాఖకు ఎవరెవరు మంత్రి అనే విషయాన్ని శుక్రవారం వరకు ప్రకటించలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు తిరుపతిలో తన మొక్కులు తీర్చుకుని, గురువారం సాయంత్రం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు అంటే శుక్రవారం.. కేబినెట్ మినిస్టర్స్ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అనే విషయాన్ని చంద్రబాబు ప్రకటించక ముందే కేంద్ర మంత్రి అమిత్ షా, మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. డిప్యూటీ సీఎంతో పాటు హోమ్ మినిస్టర్ కూడా పవన్ కళ్యాణెళి అనేలా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో ప్రచారం జరిగినా.. ఫైనల్‌గా పవన్ కళ్యాణ్‌కు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా నియమిస్తూ అధికారికంగా విడుదల చేసిన జాబితాలో ప్రకటించారు. పవన్ కళ్యాణ్‌కు కూడా ఈ శాఖలపై ఆసక్తి ఉన్నట్లుగా కూడా వార్తలు వైరల్ అయ్యాయి. ఇక ఈ ప్రకటనతో ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

**మొదటిపేజీ తరువాయి...**

ఇక్కడ మొదటి పూజ జరిగిన తర్వాత తెలంగాణలోని ఇతర ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గోల్కొండ తర్వాతనే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్‌దర్వాజ మహంకాళి ఆలయంలో పూజలు జరుగుతాయి. ఆషాఢమాసంలో చివరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో బోనాల ఉత్సవాలు సమాప్తం అవుతాయి. గోల్కొండ కోటపై గల శ్రీఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో జూలై 7నుంచి నెల రోజుల వరకు ప్రతీ గురువారం, ఆదివారం బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరం నలు మూలల నుంచే గాక, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. గోల్కొండ బోనాల ట్రస్ట్‌బోర్డు కమిటీ పదవీకాలం ముగియడంతో దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతుందని వారు తెలిపారు. ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష పదవికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే చాలామంది రాష్ట్ర మంత్రులను కలుస్తూ తనకు అవకాశం కల్పించాలని కోరారు.

## సంపాదకీయం

శనివారం, జూన్ 15, 2024

# బంగారు తల్లులకు బాత్ రూమ్‌లు కట్టరా?

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరుతో మౌలిక వసతులు చేపట్టడానికి ఇచ్చిన ఉత్తర్వులు GO Ms No -5 జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఈ కమిటీలు పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలను కల్పించటం కోసం పది అంశాలుగా శ్రీకారం చుట్టాయని చెబుతున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎంతో ప్రశంసనీయమైనదని వ్యాఖ్యానిస్తున్నారు. ఇంత వరకు బాగానే వుంది కానీ రాష్ట్రంలో నిన్నటి నుండి బడి గడప తొక్కుతున్న బంగారు తల్లులకు బాత్‌రూమ్ సౌకర్యాలు కల్పించడానికి ముఖ్యమంత్రికి మనసెందుకు రావడం లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలు –25,331, మాధ్యమిక పాఠశాలలు 6883, ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలు 123, మాధ్యమిక హైస్కూల్ 202, మాధ్యమిక సెకండరీ స్కూల్స్ 9937, ప్రాథమిక మాధ్యమిక మాధ్యమిక సెకండరీ స్కూల్స్ 817... మొత్తం 43,293 వేల వరకు ఉన్న పాఠశాలల్లో 35 వేలకు పైగా పాఠశాలలకు మూత్రశాలలు లేవు. మూత్రశాలలు ఉన్నా వాటిని ఉపయోగించడానికి ఏమాత్రం పనికిరాకుండా తయారైనవి. నీటి సౌకర్యం లేని కారణంగా అనేక విద్యాసంస్థల్లో మూత్రశాలకు తాళాలు పడివున్నాయి. మూత్రశాలలు, నీటి సౌకర్యం కలిగివున్న విద్యా సంస్థలకు స్కావెంజర్ పోస్ట్ లేని కారణంగా తీవ్రమైన దుర్వాసనలు వస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్‌లో సుమారు 30 లక్షల మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ప్రతి ముగ్గురిలో ఒక్కరికి మాత్రమే మూత్రశాలల సౌకర్యం ఉన్నదని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. పట్టణ, నగర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థినులకు మూత్రశాలలు లేని కారణంగా వారు చెప్పుకోలేని బాధలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థినులు చెట్టు పుట్టలు చాటున చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. కొన్ని చోట్ల విద్యార్థినులు గోనె బస్తాలతో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించుకుంటున్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో ఉండి చదువుకుంటున్న విద్యార్థినులకు సైతం తగినన్ని మూత్రశాలు లేవు. రాష్ట్రంలో రెండు వేల హాస్టల్స్ ప్రైవేటు భవనంలో నడుస్తున్నాయి. ఈ భవనాలలో 200 మంది విద్యార్థులకు రెండు బాత్‌రూములు మాత్రవే ఉంటున్నాయి. కొన్నిహాస్టల్స్‌లో విద్యార్థినులు పాత చున్నీలతో మూత్రశాలలను నిర్మించుకుంటున్నారు. మరికొన్నిచోట్ల కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం కోడి కూతకన్న ముందే లేచి చెరువులు, వాగులు చెంతకు చేరుతున్నారు. ఇలా ఆరు బయటకు వెళుతున్నప్పుడు పదుల సంఖ్యలో విద్యార్థినులు విష సర్పాల కాటుకు గురై, నీటి ప్రవాహంలో పడి చనిపోతున్నారు. కొన్ని జిల్లాలలో పాఠశాలలకు వస్తున్న మహిళా టీచర్లకు సైతం మూత్రశాలల సౌకర్యం లేక కేవలం మూత్రశాలల కొరకే స్కూల్ పక్కన గల ఇంటిని అద్దెలకు తీసుకుంటున్నారు 77 సంవత్సరాల పాలనలో భావి పౌరులు మరుగుదొడ్లు లేక, బహిరంగ ప్రదేశాలలో కాలకృత్యాలు తీర్చుకోవడం స్వతంత్ర భారతదేశంలో సిగ్గుపడాల్సిన విషయం. పాఠశాలలకు హాజరవుతున్న బాలికల సంఖ్య తక్కువ. ఆ కాస్త మంది కూడా చదువు నుండి జారిపోవడానికి మూత్రశాలల సౌకర్యం లేకపోవడం ఒక ప్రధాన కారణం అని అనేక సర్వేలు తెలుపుతున్నాయి అయితే మన పాలకులకు మూత్రశాలలు నిర్మించాలనే స్పృహ కలగడం లేదు. పిడికెడు మంది కొలువుదీరిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఉండే భవనంలో ముత్రశాలలకు లక్షల రూపాయలు ఖర్చు పెడతారు. కోట్ల నిధులు వెచ్చించి మూత్రశాలలు నిర్మించినట్లు ఈ మధ్య మీడియాలో ప్రసారమైంది. కొంతమంది కోసం ప్రజా ధనాన్ని మంచినీళ్ళలాగా ఖర్చు చేసే పెద్దలు. లక్షలాది మంది పేదింటి బిడ్డలకు మూత్రశాలలు నిర్మించటానికి మనసు ఒప్పడం లేదు. విద్యాసంస్థలలో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేకపోతే కోర్టు తీవ్రంగా మందలిస్తూ ఆరు నెలల్లో అన్ని విద్యాసంస్థలకు మూత్రశాలలూ, మంచినీటి సౌకర్యం కల్పించాలని మళ్లీ ఆదేశించింది. అయినా ప్రభుత్వం కాళ్లు కదపలేదు. ఆడపిల్లగా పుట్టినందుకా మాకు ఇంత 'ఘోష అంటూ విద్యార్థినీలు నిలదీస్తున్నా స్పందించే నాధుడే లేదు. మన పక్కనే తమిళనాడు, పంజాబ్ ఉత్తరప్రదేశ్, హర్యానా తదితర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించడంలో బాగా వెనకబడిపోయిందని జాతీయ సర్వేలు తెలుపుతున్నాయి. విద్యా హక్కు చట్టం వస్తే మన విద్యా సంస్థలకు సకల సౌకర్యాలు వస్తాయని ప్రభుత్వాలు చెప్పాయి. ఈ చట్టం అమల్లోకి వచ్చి 14 సంవత్సరాలు పూర్తయింది. అయినా పాఠశాలల్లో ఈ మౌలికమైన మార్పులు జరగలేదు. మూత్రశాలల సౌకర్యం మెరుగుపడలేదు. పాలకులకి ఓట్లు రాల్చే పథకాల పైన ఉన్న ప్రేమ బాలికల విద్యా భవిష్యత్తుపై లేకపోవడం దురదృష్టకరం. మన మూత్రశాలల్లో చిట్టి తల్లులకు చింతలు తీర్చేవారు లేకపోవడం ఘోరం. మూత్రశాలల సమస్యల పరిష్కారం కోసం బంగారు తల్లులందరూ భద్రకాళులు కావాలి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఒత్తిడి తెచ్చి కనీస సౌకర్యాలకై పోరాడాలి..!

# అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి రావాలి

## - జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి వుట్కూరి వెంకట రమణా రెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** అధికారులు ప్రజాప్రతినిధులు కలసి పనిచేసినప్పుడే ప్రజలకు సుపరిపాలన అందించవచ్చని ఇల్లంతకుంట ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జెడ్పి సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో నియోజకవర్గాన్ని, ఇల్లంతకుంట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని, మానకొండూరు శాసనసభ్యులు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని విషయాలలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంటుందని, కొంతమంది పనిగట్టుకుని ప్రభుత్వంపై, పాలకులపై ,విమర్శలు, అసత్య ఆరోపణలు అసత్య ఫిర్యాదులు చేయడం జరుగుతుందని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తి స్థాయిలో విషయాలను తెలుసుకొని అధికారులు స్పందిస్తే, ప్రజాప్రతినిధుల మధ్య ,అధికారుల మధ్య ఎలాంటి బేధాలు రావని పేర్కొన్నారు. మండలంలో ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సంవత్సవాల తరబడిఅక్కడే ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారికి స్థానచలనం కల్పిస్తే బాగుంటుందన్నారు. మంచి పాలన అందించేందుకు అధికారులు అందరు సిద్ధంగా ఉండాలన్నారు.



జడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి వుట్కూరి వెంకట రమణా రెడ్డి

# ఎమ్మెల్యే సాబ్ కనికరించండి

## - నిధుల విడుదలకు సహకరించండి - ఎమ్మెల్యే కు మాజీ సర్పంచ్ల వినతి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ఎమ్మెల్యే సాబ్ కనికరించండి అంటూ రామడుగు మండల తాజా మాజీ సర్పంచ్ లు అందరూ మొర పెట్టుకున్నారు. 16 నెలల నుండి ఎస్ ఎఫ్ సి నిధులు విడుదల అవ్వక అప్పుల పాలై దివాలా తీసామని మొరపెట్టుకున్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులకు బంగారం కుద బెట్టుకొని డబ్బులు తెచ్చమ్మని వాపోయారు. మండలం మొత్తం సర్పంచ్ లకు 3 కోట్ల బిల్లులు రావాలని తెలిపారు. ఎప్పటికైనా మా బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిల్లుల విడుదలకు సహకరించాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## విస్తరణకు రెడీ...

# భారమంతా అధిష్టానంపైనే

**హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉండే అవకాశాలున్నాయి. ఎప్పుడైనా మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశముందని చెబుతున్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కసరత్తులు పూర్తి చేసినట్లు తెలిసింది. ఢిల్లీ పెద్దల నుంచి మంత్రివర్గ విస్తరణకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గంలో ఇంకా ఆరు స్థానాలు ఖాళీగానే ఉంచారు. అనేక శాఖలను పలువురు మంత్రులు చూస్తున్నారు. ఇది వారికి కొంత ఇబ్బందిగా మారింది. దీంతో పాటు కొన్ని సామాజికవర్గాలకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో ఈసారి వారికి అవకాశమివ్వాలని నిర్ణయించారని తెలిసింది. ఇటీవల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరయిన రేవంత్ ఈ మేరకు విస్తరణకు సంబంధించిన హామీని పొందినట్లు చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరపడుతుండటంతో రేవంత్ రెడ్డి త్వరగానే విస్తరణకు రెడీ అవుతున్నారని తెలిసింది.తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కసరత్తు జరుగుతోంది. ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15వ తేదీలోపు పూర్తిస్థాయి మంత్రివర్గం ఉండాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపి పన్నెండు మంది మాత్రమే కేబినెట్ లో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏర్పడిన తొలి మంత్రివర్గంలో పన్నెండు మందికే స్థానం దక్కింది. మరికొందరికి అవకాశం ఇవ్వాలని ఆలోచించినా లోక్‌సభ ఎన్నికల తర్వాత మిగిలిన స్థానాలను భర్తీ చేయాలన్న ఆలోచనలో హైకమాండ్ ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో అందరూ కలసి పనిచేసేందుకు కొన్ని ఖాళీలను కావాలని అలాగే ఉంచారు. మంత్రివర్గంపై ఎందరో ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి గత ఎన్నికల్లో ఒక్కరూ కాంగ్రెస్ నుంచి గెలవలేదు. మొన్న కంటోన్మెంట్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికలు పూర్తి కావడంతో విస్తరణ చేపట్టాలని ఆలోచిస్తున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో రెడ్డి సామాజికవర్గం నుంచి నలుగురు మంత్రులుండగా, ఎస్సీ, బీసీ సామాజికవర్గాల నుంచి ఇద్దరు, ఎస్టీ, కమ్మ, వెలమ సామాజికవర్గాల నుంచి ఒక్కొక్కరు లెక్కన కేబినెల్ లో చోటు దక్కింది. అయితే ఈసారి విస్తరణలో మైనారిటీలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. మైనారిటీకి చెందిన వారిని ఎమ్మెల్సీగా చేసి కేబినెట్ లో చోటు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. దీంతో పాటు ముదిరాజ్ వర్గానికి చెందిన వారికి కూడా ఈసారి కేబెనెట్ లో ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయి. అయితే ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి పదవి ఇచ్చే ఆలోచనలో మాత్రం కాంగ్రెస్ నాయకత్వం లేదు. అది పార్టీ క్యాడర్ లోకి తప్పుడు సంకేతాలు పంపుతుందని భావిస్తున్నారు. అందుకే పార్టీకి గత ఎన్నికల్లో పనిచేసిన వారికే కేబినెట్ లో చోట కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. ఈ జిల్లా నుంచి ఒకరికి అవకాశం ఉండనుంది. నిజామాబాద్ జిల్లా నుంచి కూడా ఈసారి కేబినెట్ లో ఒకరికి ఛాన్స్ ఉంటుందని చెబుతున్నారు. అయితే రెడ్డి సామాజికవర్గాల నుంచి కాకుండా ఇతర సామాజిక వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న యోచనలో రేవంత్ ఉన్నారు. పార్టీ కో?సం పనిచేసి త్యాగాలు చేసిన వారిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఎవరిని నొప్పించకుండా కేబినెట్ కూర్పు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. అయితే కేబినెట్ విస్తరణ చేసినా రేవంత్ రెడ్డి ఆ నెపాన్ని హైకమాండ్ పైనే నెట్టే అవకాశముంది. తనకు ఏమాత్రం సంబంధం లేదని, హైకమాండ్ సూచన మేరకే తాను విస్తరణ చేశానని చెప్పే అవకాశాలు ఎక్కువ. అయితే ఎక్కువ అసంతృప్తులు చోటు చేసుకోకుండా, మంత్రి పదవి రాని వారికి తర్వాత జరిగే మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పిస్తామన్న హామీ కూడా గట్టిగా ఇవ్వాలన్న నిర్ణయంతో రేవంత్ ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద అతి త్వరలోనే రేవంత్ రెడ్డి తన మంత్రివర్గాన్ని విస్తరించబోతున్నారన్న వార్త తెలిసిన వెంటనే ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.



## ఎరువుల గోదాంను పరిశీలించిన సింగిల్ విండో చైర్మన్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలం లోని వెధిర గ్రామంలో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాం పనులను శుక్రవారం రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా లోపల జరుగుతున్న పనులను పరిశీలించారు. అలాగే ఎలాంటి అవకతవకలు లేకుండా పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను కోరారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం - రైతన్నలకు కష్టాలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలం గుండి సబ్ స్టేషన్ పరిధిలోనీ ఎస్ ఆర్ ఎస్ పి కాలువ పక్కన ఉన్న డి టీ ఆర్ ట్రాన్ఫార్మర్ గత 15 రోజుల క్రితం కలిపోవడంతో సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తికెళ్ళన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం నార్లు పోసే మించిపోతున్నదని ఎప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్ఫర్మర్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# రుణమాఫీపై కొత్త గైడ్ లైన్స్



**హైదరాబాద్:** రుణమాఫీ స్కీమ్ పై తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15వ తేదీలోపు రూ. 2 లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని గత కొద్దిరోజుల కిందట సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెప్పిన సంగతి తెలిసిందే. ఎన్నికలు ముగియటంతో రుణమాఫీపై రేవంత్ సర్కార్?గట్టిగా ఫోకస్ చేసే పనిలో పడింది. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన నేపథ్యంలో? ఏ విధంగా అమలు చేస్తారనే దానిపై రైతుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా కటాఫ్ తేదీ ఎలా ఉంటుందనే దానిపై చర్చ జరుగుతోంది. దీనికితోడు ఏకకాలంలో రైతుల రుణమాఫీ ఎలా సాధ్యమవుతుందనేది కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ప్రతిపక్ష పార్టీల నుంచే అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అయితే రేవంత్ సర్కార్ మాత్రం?. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని చెబుతున్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ కోసం రూపొందించే విధివిధానాలపై సర్కార్ ఇప్పటికే ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. అయితే ఈ వారంలోనే మంత్రివర్గం సమావేశం అవుతుందని తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా రుణమాఫీపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారని ప్రభుత్వ వర్గాల మేరకు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న రుణాలు ఎన్ని?? కటాఫ్ తేదీని నిర్ణయించటం, అధిక సంఖ్యలో రైతులకు లబ్ధి చేకూర్చే మార్గాలపై కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. దాదాపు ఈ సమావేశం తర్వాత?. కీలక ప్రకటన వెలువడే ఛాన్స్ ఉంది. అయితే రుణమాఫీ గైడ్ లైన్స్ విషయంలో ప్రభుత్వం సరికొత్త ఫార్ములాను కూడా పరిశీలిస్తోందని సమాచారం..!రుణమాఫీ స్కీమ్ లో లబ్ధిదారులుగా ఎవరిని గుర్తించాలి..? ఎలాంటి రుణాలకు ఈ స్కీమ్ ను వర్తించాలనే దానిపై కూడా సర్కార్ పలు ఆలోచనలు చేస్తోంది. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ మార్గదర్శకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్కీమ్ లో కింద అర్హులైన రైతులందరికీ ప్రతి ఏడాది రూ. 6 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తోంది. అయితే ఈ స్కీమ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పన్నులు చెల్లించే వారికి వర్తించదు. కేవలం రైతులకు మాత్రం వర్తిస్తుంది. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో పలు పదవుల్లో ఉండే వారిని కూడా ఈ స్కీమ్ ను మినహాయించారు. వీటితో పాటు మరికొన్ని మార్గదర్శకాలు కూడా ఈ స్కీమ్ కు సంబంధించి ఉన్నాయి.

# లొంగిపోయిన మావోయిస్టు దంపతులు..

## రూ.8లక్షల రివార్డు అందజేత



**కరీంనగర్ :** మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయిన ఇద్దరు మావోయిస్టు దంపతులు వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు వరంగల్ ఇన్చార్జి కమిషనర్ అభిషేక్ మహంతి కరీంనగర్ కమిషనరేట్ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మావోయిస్టు దంపతులు తిక్క సుష్మిత అలియాస్ చైతే మడకం దూల అలియాస్ దూల పోలీసుల ఎదుట లొంగి పోయారన్నారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు సెంట్రల్ కమిటీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంచార్జి వద్ద సుష్మిత సెంట్రల్ కమిటీ స్టాఫ్ గా, దూల ప్రొటెక్షన్ టీం మెంబర్ గా పనిచేశారన్నారు. హన్మకొండ జిల్లా హాసన్ పర్తి మండలం సుదంపల్లి గ్రామానికి చెందిన తిక్క సుష్మిత (27) ఇంటర్మీడియేట్ వరకు చదువుకుందని, తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు సానుభూతిపరుడుగా పనిచేశాడన్నారు. అతన్ని చూసి ఆకర్షితురాలైన సుష్మిత తన చదువు అనంతరం 2016 సంవత్సరంలో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరిందన్నారు. ఛత్తీస్ గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా, పరియా గ్రామానికి చెందిన మడకం దూల అలియాస్ దూల ఐదవ తరగతి వరకు చదువుకున్నాడన్నారు. తన అన్నయ్య అయినా ఐయేత 2008 సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడని, అతన్ని చూసి ఆకర్షితుడైన దూల 2015 వ సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ అయిన జోగి ప్రోత్సాహంతో సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడన్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి 2020 మార్చి నెలలో 30 వ తేదీన వివాహం చేసుకున్నారన్నారు. తరువాత వివిధ హొదాల్లో పలు చోట్ల పనిచేశారన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయి, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం గురించి తెలుసుకుని ఆకర్షితులైన మావోయిస్టు దంపతులు వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. వీరిరువురికి ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు నగదు రివార్డ్ వున్నదని 8 లక్షల రూపాయలు బ్యాంకు డీడీ రూపంలో వారికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏసీపీ తిరుమల్, హాసనపర్తి ఇన్స్పెక్టర్ సురేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంబానీ కోడలా మజాకానా...

## రాధికా మర్చంట్ క్రూయిజ్ పార్టీ లుక్స్ చూశారా..?



చిన్నదైనా.. పెద్దదైనా సెలబ్రిటీల ఇళ్లలో జరిగే ప్రతి వేడుకా అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ఇక అపర కుబేరుడైన ముకేశ్ అంబానీ ఇంట జరిగే వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. ముఖ్యంగా ఈ ఏడాది అంబానీ ఇంట జరిగిన వేడుకలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ – రాధిక మర్చంట్ వివాహం ఈ ఏడాది జులైలో జరగనున్న విషయం తెలిసిందే. దీంతో అంబానీ ఇంట ఐదు నెలల ముందే పెళ్లి వేడుకలు మొదలయ్యాయి. మార్చిలో జరిగిన తొలి ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు హాజరై సందడి చేసిన విషయం తెలిసిందే. ఇక గత నెలలో రెండో ప్రీ వెడ్డింగ్ వేడుకలను కూడా నిర్వహించారు. అత్యంత విలాసవంతమైన భారీ క్రూయిజ్‌లో నాలుగు రోజులు పాటు సముద్రంలోనే ఈ వేడుకలు జరిగాయి. ఇక ఈ వేడుకల్లో కాబోయే పెళ్లి కూతురు ఆకర్షణీయమైన దుస్తుల్లో అలరించింది. సందర్భానికి తగినట్లుగా రెడీ అవ్వడం రాధికకు వెన్నతో పెట్టిన విద్య. పండుగలు, పూజలప్పుడు సంప్రదాయ వస్త్రధారణతో మెరిసిపోయే ఈ ముద్దుగుమ్మ.. పార్టీలు, ఇతర అకేషన్లలో మోడ్రన్ లుక్‌లో దర్శనమిస్తుంటుంది. ఈ నేపథ్యంలో క్రూయిజ్ పార్టీలో అంబానీ స్టేటస్‌కు తగ్గట్లు మోడ్రన్ డ్రెస్సులతో అలరించింది. మరోసారి తన ఫ్యాషన్ లుక్స్‌తో కట్టిపడేసింది. ఈ మోడ్రన్ డ్రెస్సుల్లో అంబానీ కోడలా మజాకానా అనిపించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

# తెలంగాణలో కొనసాగుతున్న ఆవర్తన ద్రోణి.. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు


హైదరాబాద్ : తెలంగాణ నుంచి మధ్య బంగాళాఖాతంలోని ప్రాంతాల వరకు కొనసాగిన ద్రోణి శుక్రవారం రాయలసీమ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కి.మీ నుంచి 5.8 కి.మీ మధ్యలో కొనసాగుతుంది. గాలులు పశ్చిమ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్రవారం మెదక్ జిల్లాలో వడగాళ్ల వాన కురిసినట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. శనివారం రాష్ట్రంలోని నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట,జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదే విధంగా ఆదివారం నిజామబాద్, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,పెద్దపల్లి, ములుగు,



భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు రెండు రోజులు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.


# నీట్ గ్రేస్ మార్కులు రద్దు

న్యూఢిల్లీ: ఎంబిబిఎస్, బిడిఎస్, ఇతర వైద్య కోర్సుల అడ్మిషన్ల కోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్) యుజి,2024 రాసిన 1,563 మంది అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వాలన్న నిర్ణయాన్ని రద్దు చేశామని, జూన్ 23న మరోసారి నిర్వహించే పరీక్షలో ఆ వి ద్యార్థులు పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నామని గురువారం సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. గ్రేస్ మార్కులు ఇచ్చిన అభ్యర్థులు మరోసారి పరీక్షను రాసే అవకాశాన్ని కల్పిస్తున్నామని కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) తరఫు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపా రు. కాగా..అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియపై స్టే ఇవ్వలేమని పిటిషనర్లకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. జూన్ 23న మరోసారి నిర్వహించే పరీక్షలో పాల్గొనలేమని ఆ 1,563 మంది విద్యార్థులు భావిస్తే గ్రేస్ మార్కులు మినహాయించి వారికి వచ్చిన అసలు మార్కులను విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది. మరోసారి నిర్వహించే పరీక్ష ఫలితాలను జూన్ 30న ప్రకటిస్తామని, ఎంబిబిఎస్, బిడిఎస్, ఇతర కోర్సుల కౌన్సెలింగ్ జులై 6న ప్రారంభమవుతుందని కేంద్రం తెలిపింది. కేంద్రం ఇచ్చిన వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం గ్రేస్ మార్కులు ఇవ్వడడంతోపాటు ఇతర అంశాలపై పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలను జులై 8న విచారిస్తామని తెలిపింది. ప్రశ్నాపత్రం లీకేజీ, ఇతర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న పిటిషనర్లు నీట్ యుజి, 2024 పరీక్షను రద్దు చేయాలని కోరుతున్నారు. ఎడ్‌టెక్ సంస్థ ఫిజిక్స్ వాలా చీఫ్ ఎగ్జిక్యుటివ్ అలఖ్ పాండేతోసహా పలువురు నీట్‌యుజి, 2024పై పిటిషన్లు దాఖలు చేశారు. కాగా..దేశవ్యాప్తంగా 4,750 సెంటర్లలో నీట్ పరీక్షను మే 5న ఎన్‌టిఎ నిర్వహించింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. జూన్ 14న ఫలితాలను ప్రకటించ వలసి ఉండగా ముందుగానే జూన్ 4న విడుదల చేశారు. జవాబు పత్రాల మూల్యాంకనం ముందుగానే పూర్తయిన కారణంగా ఫలితాలను ముందుగానే ప్రకటించినట్లు తెలుస్తోంది. ప్రశ్నాపత్రం లీకేజి, 1500 మందికి పైగా అభ్యర్థులకు గ్రేస్ మార్కులు




ఇవ్వడంపై విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. వివిధ హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌టిఎ చరిత్రలోనే మొట్టమొదటిసారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. వీరిలో ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని ఒకే కేంద్రంలో పరీక్ష రాసినవారే కావడంతో పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అక్రమాలపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు జూన్ 10న ఢిల్లీలో నిరసన తెలిపారు. గ్రేస్ మార్కులు కలపడం వల్లనే 67 మంది విద్యార్థులు టాప్ ర్యాంకు సాధించారని వారు ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్, ఇతర సంబంధిత కోర్సులలో అడ్మిషన్ల కోసం నీట్ యుజిని ఎన్‌టిఎ నిర్వహిస్తోంది.

# గొర్రెల స్కామ్ పై ఇడి నజర్



హైదరాబాద్ : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల స్కాం కేసులో విచారణకు ఇడి రంగంలోకి దిగింది. ఈ కేసులో రూ. 700 కోట్ల అవినీతి జరిగినట్టు ఆరోపణలు రా వడం తో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఎ) కింద ఇడి విచారణ చేపట్టేందుకు సిద్ధం అయ్యింది. ఈ చట్టం కింద ఇసిఐఆర్‌ను ఇడి నమోదు చేసింది. ఈ సందర్భంగా మ నీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఏ) కింద దీనిపై విచారణ చేపట్టాలని నిర్ణయించడంతో పాటు ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గొ ర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ఎండికి ఇడి లేఖ రాసిం ది. గొర్రెల పంపిణీకి సంబంధించిన అన్ని వివరాలు ఇవ్వాలని ఆ సంస్థను ఆదేశించింది. గొర్రెల కొనుగోళ్ల కోసం ఏ యే జిల్లాలో ఏ అధికారి ఖాతాలో డబ్బుజమైంది..? ఎంత జమ చేశారు? తదితర వివరాలను ఇవ్వాలని సూచించింది. దీం తోపాటు గొర్రెల ర వాణా కోసం కాంట్రాక్టు కుదుర్చుకున్న ఏజెన్సీల వివరాల గురిం చి కూడా ఇవ్వాలని ఇడి ఈ లేఖలో కో రింది.

ఈ నేపథ్యంలోనే జిల్లాల వారీగా లబ్ధిదారుల పేర్లు, వారి అడ్రస్, ఫోన్ నంబర్లు, వారి బ్యాంకు ఖాతాల వివరాలు, వారి చెల్లించిన డిడిల సమాచా రం, వాటి తాలుకూ బ్యాంకు వివరాలను కూడా ఇవ్వాలని ఇడి ఆ లేఖలో సూచించింది. వీరితో పా టు గొర్రెలు అమ్మిన వారి వి వరాలు, వారి పేర్లు, వారికి చెల్లించిన బ్యాంకు వివరాలను కూడా ఇవ్వాలని ఇడి పేర్కొంది. దీం తోపాటు జిల్లాల వారీగా గొర్రెల రవాణాకు ఉపయోగించిన వా హనాలు, ఆయా వాహనాల నెంబర్‌లతో పాటు గొర్రెల మేత కోసం వాడిన దాణా, ఆ దాణా ఎవరి దగ్గరి నుంచి కొనుగోలు చేశారు, జిల్లాల వారీగా వివరాలను, వారికి చెల్లించిన బ్యాంకు వివరాలను పేర్కొనాలని ఇడి తెలిపింది. ఇవన్నీ అందజేయాలని ఆదేశిస్తూ ఇడి లేఖ రాయడం ప్రస్తుతం తెలంగాణలో సంచలనం సృష్టించింది.

**ఇప్పటికే పదిమంది నిందితులను గుర్తించిన ఎసిబి...**

పశుసంవర్ధకశాఖ మాజీ ఎండి రాంచందర్ నాయక్, అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లపై ఏసిబి కస్టడీ విచారణ కొనసాగుతుండగా గొర్రెలను అమ్మిన వారికి కాకుండా ఇతర బినామీ ఏజెన్సీల వివరాల గురించి కూడా ఇడి ఆరా తీస్తోంది. గొర్రెలను అమ్మిన వారికి కాకుండా ఇతర బినామీ లకు డబ్బులను ఎందుకు బదలాయించాల్సి వచ్చిందన్న ప్రశ్నకు ప్రస్తుతం ఏసిబి కస్టడీలో ఉన్న అధికారులు జవాబు ఇవ్వలేదని సమాచారం.మరోవైపు గొర్రెల పంపిణీ పథకంలో అవినీతి జరిగిందన్న ఏసిబి అధికారులు ఈ కేసులో పది మంది నిందితులను గుర్తించారు.

**రూ. 700 కోట్ల అవినీతి..**

కాగా, తెలంగాణలో గొర్రెల కొనుగోళ్లలో రూ.700 కోట్ల స్కాం జరిగిందని ఏసిబి ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గొర్రెల కొనుగోలు వ్యవహారంపై ఇడి ఫోకస్ పెట్టింది. ఎసిబి కేసు ఆధారంగానే ఇడి దర్యాప్తు ప్రారంభించనుంది. గొర్రెల పంపిణీలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇడి రంగంలోకి దిగడంతో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

# పాఠ్యపుస్తకాలు వెనక్కి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠ్యపుస్తకాలు వెనక్కి తీసుకోవాల ని విద్యాశాఖ ఆదేశించింది. బుధవారం పాఠశాల ల్లో ఒకటవ తరగతి నుంచి పదోతరగతి వర కు వి ద్యార్థులకు అధికారులు పాఠ్యపుస్తకాలు వ ర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు. 24 లక్షల మంది వి ద్యార్థులకు 2కోట్ల 10లక్షలు పాఠ్యపుస్తకాలు ము ద్రించారు.ఇందుకోసం రూ.120 కోట్లు వెచ్చించారు. ఇప్పుడు 24 లక్షల పుస్తకాలు తిరిగి వెనక్కు తీసుకుంటున్నారు. ఒక్క పుస్తకానికి క నీసం రూ. 20 ఖర్చు అయిందనుకున్నా వీటి విలువ దాదాపు 5 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. ఒక చిన్న ముద్రణ తప్పు వల్ల ఈ విద్యాశా ఖ పె ద్ద మూల్యమే చెల్లించుకోవాల్సి వచ్చిందని భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రా రంభించిన తొలిరోజు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామన్న ఆనందం ప్రభుత్వ వర్గాల్లో లేకుండా పో యింది. పాఠ్యపుస్తకాల్లో ముందు మాట మా ర్చకుండా ముద్రించడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది.

